క్లుప్తంగా

డ్రైనేజీ పనులు ప్రారంభం



కామారెడ్డి రూరల్: శాబ్దిపూర్‌లో సీసీ డ్రైనేజీ పనులను ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు, సర్పంచ్ పస్తం యాదమ్మలు గురువారం ప్రారంభించారు. రూ.10 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో పనులు చేపడుతున్నట్లు వారు తెలిపారు. మాజీ జడ్పీటీసీ నిమ్మ మోహన్‌రెడ్డి, ఉప సర్పంచ్ నాగరాజు పాల్గొన్నారు.

అంబలి కేంద్రం..

బాన్సువాడ: పట్టణంలోని తాడ్కోల్ చౌరస్తా సమీపంలో గురువారం అంబలి కేంద్రాన్ని బీఆర్‌ఎస్ నాయకులు పోచారం సురేందర్‌రెడ్డి ప్రారంభించారు. కీ.శే నాగులగామ గిర్మయ్య జ్ఞాపకార్థం అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పట్టణ వాసులు అంబలి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సురేందర్ రెడ్డి అన్నారు. నిర్వాహకులు నాగులగామ వెంకన్న, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, నాయకులు పాత బాలకృష్ణ, వినయ్ పాల్గొన్నారు.

నెమ్లిలో చలి వేంద్రం..

నస్రుల్లాబాద్(బాన్సువాడ): నెమ్లి గ్రామ బస్టాండులో ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రంను గ్రామ సర్పంచ్ పందిరి గంగామణి ప్రారంభించారు. ఆమె వెంట గ్రామస్తులు భూమేష్, నాయిని హన్మండ్లు, కుర్మ భాస్కర్, సంతోష్‌రెడ్డి ఉన్నారు.

ఈవ్‌టీజింగ్‌కు పాల్పడొద్దు



ఎల్లారెడ్డి: పట్టణంలోని మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు షీటీం గురువారం అవగాహన కల్పించింది. విద్యార్థులు ఈవ్ టీజింగ్‌లకు పాల్పడవద్దని సూచించారు. చిన్నారులు వాహనాలను నడిపి ప్రమాదాలకు గురి కావద్దని, ప్రమాదాలకు కారణమైన వారి తల్లిదండ్రులు శిక్షను అనుభవించాల్సి ఉంటుందన్నారు. షీటీం ఎస్సై ప్రకాష్, సిబ్బంది ఉన్నారు.

పథకాలు దేశానికే ఆదర్శం

పిట్లం(జుక్కల్): బీఆర్‌ఎస్ ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శమని, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదలకు వరంలాంటివి అని మండల బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు విజయ్ పేర్కొన్నారు. ఆయన గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.

పాకనాటి రెడ్డి కార్యవర్గం

భిక్కనూరు: జంగంపల్లిలో పాకనాటిరెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చెన్నప్పగారి మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చెన్నప్పగారి ప్రవీణ్ రెడ్డి, కోశాధికారిగా మరెడ్డి కృష్ణారెడ్డిలు ఎన్నికయ్యారు.

జీపీకి బాడీఫ్రీజర్ వితరణ



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మాల్తుమ్మెద జీపీకి గురువారం గ్రామానికి చెందిన బూరన్నగారి రఘుపతి గౌడ్, బారాది శ్రీనివాస్‌రెడ్డి రూ.52 వేల విలువైన బాడీఫ్రీజర్‌ను వితరణ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతిభ, పంచాయతీ కార్యదర్శి నర్సింలు పాల్గొన్నారు.

వెండి పాదుకల అందజేత

నస్రుల్లాబాద్(బీర్కూర్): బీర్కూర్ మండల కేంద్రంలో గల కోదండ రామాలయం రాముల వారికి గ్రామానికి చెందిన ఉడుత రజిత-ప్రకాష్ దంపతులు రూ.72వేలు విలువ గల వెండి పాదుకలను అందించారు. స్థానిక ఎంపీపీ రఘు చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు గురువారం అందించారు.

మొక్కలను సంరక్షించాలి

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): హరితహారం నర్సరీలో పెంచుతున్న మొక్కల సంరక్షణకు తగిన చర్యలు చేపట్టాలని నాగిరెడ్డిపేట ఎంపీడీవో రఘు సూచించారు. రాఘవపల్లి, చీనూర్ గ్రామాలలో గల నర్సరీలను గురువారం ఆయన పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులు సరేందర్, క్రిష్ణమూర్తి ఉన్నారు.

ఎడ్లబండ్ల ప్రదర్శన

లింగంపేట(ఎల్లారెడ్డి): లింగంపల్లి(ఖుర్దు) హనుమాన్ ఆలయం వద్ద గురువారం గ్రామస్తులు ఎడ్లబండ్లతో పాటు ట్రాక్టర్ల ప్రదర్శన నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా డప్పువాయిద్యాలతో ఎడ్లబండ్లను ఊరేగించి హనుమాన్ ఆలయం చుట్టూ ఐదు సార్లు ప్రదక్షిణ చేసి మొక్కులు తీర్చుకున్నారు. జాతరకు ఆయా గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. రాత్రి భజన కార్యక్రమం నిర్వహించారు.

ఘనంగా హనుమాన్ జయంతి



ఎల్లారెడ్డిలో..



లింగంపేటలో..



గోపాల్‌పేటలో హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి తదితరులు



సదాశివనగర్‌లో పూజలు చేస్తున్న భక్తులు



ఎల్లారెడ్డి కాలాగ్ని రుద్ర హనుమాన్ ఆలయంలో..



దేవునిపల్లి హనుమాన్ ఆలయంలో..

హనుమాన్ జయంతోత్సవాలను గురువారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొన్ని ఆలయాల్లో భజన మండళ్ల ఆధ్వర్యంలో భజన కీర్తనలు ఆలపించారు. హనుమాన్ చాలిసా పఠనంతో పాటు భక్తి గీతాలతో ఆలయాలు మారుమ్రోగాయి. అనంతరం హనుమంతుడి భారీ విగ్రహాలు, చిత్రపటాలను ట్రాక్టర్లు, ఇతర వాహనాలపై ఉంచి ప్రధాన వీధుల మీదుగా ఊరేగింపు నిర్వహించారు. శోభాయాత్రతో వీధులన్నీ కాషాయమయం అయ్యాయి. అలాగే పలుచోట్ల అన్నదానం ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. – సాక్షి నెట్‌వర్క్



చిన్నమల్లారెడ్డిలో.. హనుమాన్ స్వాములు



సీతాయిపల్లిలో ర్యాలీ తీస్తున్న హనుమాన్ భక్తులు



తాడ్వాయిలో ..



ఎల్లారెడ్డిలో.. మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి తదితరులు



భిక్కనూరులో ..



బాన్సువాడలో..



కామారెడ్డిలో డాన్సులు చేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు



గౌరారం హనుమాన్ ఆలయంలో..



కామారెడ్డిలో పల్లకిలో ఆంజనేయుడు



రాజంపేటలో..



పెద్దకొడప్‌గల్‌లో అన్నదానం చేస్తున్న దృశ్యం



భజనలు చేస్తున్న భక్తులు



బీర్కూర్‌లో శోభాయాత్ర..



నిజాంసాగర్‌లో..



పూజలు చేస్తున్న కాంగ్రెస్ నేతలు



హనుమాన్ చాలీసా పఠనం చేస్తున్న భక్తులు

బీజేపీ ఆవిర్భావ వేడుకలు



సదాశివనగర్‌లో బీజేపీ జెండాను ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

నిజాంసాగర్‌లో..



గాంధారిలో ..

దేవునిపల్లిలో ..

బీజేపీ ఆవిర్భావ వేడుకలు జిల్లా వ్యాప్తంగా కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు చోట్ల పార్టీ జెండాలను ఎగురవేశారు. పార్టీ కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అలాగే భారత మాత చిత్రపటానికి పూలమాలలు వేశారు. బీజేపీ అభివృద్ధికి కృషి చేసిన దివంగత నేతలను స్మరించుకుని వారి సేవలను కొనియాడారు. సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అని గుర్తు చేశారు. - సాక్షి నెట్‌వర్క్



బీబీపేటలో..

భిక్కనూరులో..



ఆర్గొండలో..

రాజంపేటలో..



చీనూర్‌లో..

బాన్సువాడలో ..



లింగంపేటలో..

తాడ్వాయి మండలం కన్‌కల్ గ్రామంలో..



మద్నూర్‌లో..



పిట్లంలో..

'బండి' అరెస్ట్‌కు నిరసనగా దిష్టిబొమ్మ దహనం



గాంధారిలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు



వెల్లుట్లలో ఇంటింటా బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నాయకులు

గాంధారి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను గురువారం బీజేపీ పార్టీ నాయకులు దహనం చేశారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా స్థానిక నెహ్రూ విగ్రహం వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అక్రమ అరెస్టును ఖండించారు.

వెల్లుట్లలో ఇంటింటా బీజేపీ కార్యక్రమం

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): వెల్లుట్లలో ఇంటింటా బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి బీజేపీ నాయకులు తిరుగుతూ బీజేపీ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సాయిబాబా, పోచయ్య తదితరులు ఉన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి



పార్టీలోకి ఆహ్వానిస్తున్న సుభాష్ రెడ్డి

సదాశివనగర్(ఎల్లారెడ్డి): కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి సూచించారు. గురువారం పద్మాజివాడి చౌరస్తాలో కాంగ్రెస్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఉత్తునూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కాంగ్రెస్ అధికారంలో ఉండగా చేసిన అభివృద్ధే కనిపిస్తుందే తప్ప బీఆర్‌ఎస్ చేసిందేమి లేదన్నారు.

పరీక్షా కేంద్రాల పరిశీలన



లింగంపేట(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాలను గురువారం ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై శంకర్, తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్‌తో మాట్లాడారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. అలాగే పరీక్ష నిర్వాహకుల వద్ద ఎలాంటి సెల్ ఫోన్లు ఉండవద్దన్నారు. బయటి వ్యక్తులను లోనికి అనుమతించవద్దన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గించకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.

మానవత్వం పరిమళించిన వేళ



బీబీపేట: మతిస్థిమితం కోల్పోయి కొంత కాలంగా మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో తిరుగుతున్న వ్యక్తిని ఎస్‌ఆర్ ఫౌండేషన్ సభ్యులు చేరదీశారు. గురువారం ఆయనను తీసుకొచ్చి స్నానం చేయించడంతో పాటు పెద్దగా పెరిగిన వెంట్రుకలకు కటింగ్ చేయించారు. నూతన వస్త్రాలు ఇచ్చి ఆయనకు కడుపు నిండా భోజనం పెట్టారు. ఎండలకు కాళ్లు కాలుతుండటంతో చెప్పులు కొనిచ్చారు.

కేటీఆర్ ఆదర్శంగా పాఠశాల పునర్నిర్మాణం



పాఠశాల వద్ద సుభాష్‌రెడ్డి, గోపికృష్ణ

బీబీపేట : మంత్రి కేటీఆర్ మిత్రుడు గోపికృష్ణ నిర్మించబోతున్న పాఠశాలను ప్రముఖ పారిశ్రామిక వేత్త సుభాష్‌రెడ్డి సందర్శించారు. గోపికృష్ణ సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం ఖాజీపల్లిలో రూ.1.60 కోట్లతో పాఠశాల పునర్నిర్మాణం చేపట్టబోతున్నారు. సుభాష్‌రెడ్డి గతంలో బీబీపేట మండల కేంద్రంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను రూ.6 కోట్లతో సొంతంగా నిర్మించిన సంగతి తెలిసిందే. దీంతో గోపికృష్ణ, సుభాష్ రెడ్డిని ఆహ్వానించి ఆయన చేపట్టబోయే పాఠశాల నిర్మాణానికి సలహాలు, సూచనలు తీసుకున్నారు. మంత్రి కేటీఆర్ తన నాయనమ్మ గ్రామం కోనాపూర్‌లో పాఠశాల నిర్మాణం చేపడుతుండడంతో ఆయనను ఆదర్శంగా తీసుకొని గోపికృష్ణ పాఠశాల నిర్మాణం చేపడుతున్నట్లుగా సుభాష్‌రెడ్డి తెలిపారు.

సంక్షిప్తం

యూత్ మండల అధ్యక్షుడిగా చెట్టే భాస్కర్

తాడ్వాయి(ఎల్లారెడ్డి): బీసీ జాతీయ సంక్షేమ సంఘం తాడ్వాయి మండల యూత్ అధ్యక్షుడిగా చెట్టే భాస్కర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. బీసీ యువత అన్ని రంగాలలో ఎదగాలని ఆకాంక్షించారు.

కొండగట్టుకు హనుమాన్ స్వాములు

మద్నూర్(జుక్కల్): మండల కేంద్రానికి చెందిన హనుమాన్ స్వాములు గురువారం ఇరుముడి కట్టుకొని కొండగట్టుకు బయలుదేరి వెళ్లారు. స్థానిక హనుమాన్ ఆలయంలో గురుస్వాముల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

హనుమాన్ ఆలయాలకు పట్టువస్త్రాల అందజేత

కామారెడ్డి టౌన్: హనుమాన్ జయంతిని పురస్కరించుకుని యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో పంచముఖీ హనుమాన్, కోదూరి హనుమాన్, శ్రీరాంనగర్ కాలనీ, స్నేహపూరి కాలనీ, హనుమాన్ గల్లిలోని ఆలయాల్లో పట్టు వస్త్రాలను సమర్పించారు. నాయకుడు చందు చేతుల మీదుగా అందజేశారు.

గజ్జెలమ్మ జాతర ప్రారంభం

నస్రుల్లాబాద్(బీర్కూర్): బీర్కూర్ మండల కేంద్రంలో గురువారం గజ్జెలమ్మ జాతరను ఎంపీపీ రఘు ప్రారంభించారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని రథ శిఖరాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 7న ఎడ్ల బండ్ల ప్రదర్శన, రథోత్సవం, 8న కుస్తీ పోటీలు నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

కంటి వెలుగుతో నిరుపేదల జీవితాల్లో వెలుగు

పిట్లం(జుక్కల్): సీఎం కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమం ప్రవేశ పెట్టి నిరుపేదల జీవితాల్లో వెలుగును నింపుతున్నారని సర్పంచ్ సావిత్రి పేర్కొన్నారు. ఆమె బొల్లక్‌పల్లిలో గురువారం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సందర్శించారు.

రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

కామారెడ్డి టౌన్: ఆస్తి పన్నుపై 5 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ ఆర్‌ఐ జానయ్య కోరారు. గురువారం జిల్లా కేంద్రంలో 5 శాతం రాయితీతో రిలయన్స్ ట్రెండ్స్ భవన యజమాని రూ.2 లక్షల 57 వేల ఆస్తి పన్ను చెల్లించారు. చెల్లించకుంటే ఆస్తులను జప్తు చేస్తామన్నారు.

రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు



కామారెడ్డి క్రైం: జిల్లా కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా బుధవారం ఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కామారెడ్డితో పాటు బాన్సువాడ, ఎల్లారెడ్డి, మద్నూర్, బిచ్కుంద మండల కేంద్రాల్లోని సున్నితమైన ప్రాంతాలలో వారం రోజులపాటు కవాతు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ అవగాహన కల్పించడం కోసం ఈ కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కామారెడ్డి డీఎస్పీ సురేష్, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది, ఆర్‌ఏఎఫ్ అధికారులు పాల్గొన్నారు.